# సహవాసంలో ఆరాధనను నడిపించే నాయకులకు మరియు సహాయకులకు మార్గదర్శక సూత్రాలు



దేవున్ని ఘనపరిచి, మహిమపర్చే ఆరాధన విధానాన్ని రూపొందించండి. దానివల్ల విశ్వాసులు బలపర్చబడతారు మరియు ఎందరో యేసును కనుగొంటారు. ఆరాధనను నడిపించి నాయకులు దేవుని వాక్యం చదవడం మరియు ప్రార్థించడం ద్వారా తమ్మునుతాము ముందుగా సిద్ధపర్చుకోవాలి. ఈ పాఠంలో ఇవ్వబడిన మార్గదర్శక సూత్రాలను ఆధారంచేసుకొని ఆరాధన కార్యక్రమాన్ని తగినంత ముందుగా రూపొందించుకోవాలి.

**1. సహవాసంలోని సభ్యుల సంఖ్యను బట్టి ఆరాధన కార్యక్రమాలుండాలి.**

- సాధారణంగా సహవాసాలు లేదా సంఘాలు ఒక చిన్న గుంపుగా ప్రారంభమౌతాయి. కాబట్టి అతి తక్కువ మంది విశ్వాసులు కలిసి ఆరాధించగలిగిన విధానంలో ఆరాధన కార్యక్రమం ఉండాలి.
- సహవాసమంతా పూర్తిగా ఆరాధనలో లీనం కావాలి. కొందరు నిశ్శబ్దంగా చూస్తూ, మరికొందరు వింటూ నిర్లిప్తంగా ఉండకూడదు. అందరూ మనస్ఫూర్తిగా దేవున్ని స్తుతించాలి. నిజానికి పెద్ద పెద్ద సంఘాలలో కన్నా చిన్న సహవాసాలలోనే ఆరాధన సజీవంగా ఉంటుంది.
- దేవున్ని స్తుతిస్తున్నప్పుడు ఆరాధన సమయమంతా మన దృష్టిని దేవునిపై కేంద్రీకరించేలా ఆరాధన కార్యక్రమముండాలి. ఆయన గుణగణాలను మనం తలపోసేలా ఉండాలి. సంగీతం ఎంత బాగుందో లేదా ఆరాధన నాయకుడు ఎంత బాగా నడిపిస్తున్నాడోనని దృష్టి అటువైపు మరలేలా ఉండకూడదు.
- దేవునిపై మన దృష్టిని నిలిపే పాటలను మరియు ఇతర కార్యక్రమాలను ఎన్నుకోవాలి. సహవాసంలోని సభ్యులు ఏమేమి నేర్చుకొంటున్నారు, వారి తలాంతులేమిటి, వారేమేమి చేయగలరు మొదలైన విషయాలను తెలిపే కార్యక్రమాలు మంచివే కాని అవి స్తుతి ఆరాధన సమయంలో కాక ఇతర సమయాలలో ఉంటే మంచిది.
- దేవున్ని ఆరాధించడానికి ఖరీదైన సంగీత పరికరాలుండాలనీగానీ, అద్భుతమైన సంగీతాన్ని అందించగల గాయకులైన విద్వాంసులు వాయిద్యాలను వాయించాలని గానీ అనుకోకండి. సంగీతం అద్భుతంగా ఉంటే చాలా మంది విశ్వాసులు పాడడం, స్తుతించడం ఆపి దాన్ని వింటూ కూర్చుంటారు. దేవున్ని పొగిడి మహిమపర్చడానికి బదులుగా మనుషుల నైపుణ్యాన్ని పొగిడే పద్ధతికి స్వస్తి చెప్పండి.

**2. సందర్భానికి, మీ సభ్యుల అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన ఆరాధన కార్యక్రమాలను ఎన్నుకొండి.**

- పరిశుద్ధాత్ముని నడిపింపును విశ్వాసులు అనుసరించకుండా చేసే ఒకే రకమైన ఆరాధన ఎప్పుడూ జరగకుండా చూసుకొండి. క్రొత్త కాపరులకు రూపొందించిన ప్రతి పౌలు–తిమోతి అధ్యయనంలో ఆరాధన కొరకు అనేక కార్యక్రమాలను పొందుపర్చడం జరిగింది. వాటి నుండి మీరు దేనినైనా ఎన్నుకోవచ్చు.
- ఆరాధన సమయానికి చాలా ముందుగానే మీ తోటి వారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని ప్రార్థనాపూర్వకంగా తయారుచేసుకొండి.
- కొంతమంది నాయకులు తాము ఇతర చోట్ల చూసిన ఆరాధన విధానాన్ని తమ సహవాసంలో పాటించాలని ఆశించవచ్చు. కాని అది విశ్వాసుల అవసరాలకు మరియు స్థానిక ఆచార వ్యవహారాలకు అనువుగా లేకపోతే దానిని పాటించవల్సిన అవసరం లేదు.
- ఒక వేళ అవిశ్వాసులెవరైనా ఉంటే, వారు క్రీస్తును కనుగొని ఆయనయందు విశ్వాసముంచడానికి సహాయపడే అంశాలను ఆరాధనలో చేర్చండి.

- ఆరాధనలోని ప్రతి అంశాన్ని వివరంగా తయారుచేస్తూ ఎటువంటి మార్పులు చేయకుండా కనీసం అవిశ్వాసుల రక్షణ నిమిత్తం కూడా ఆరాధన కార్యక్రమాన్ని మార్చడానికి ఇష్టపడని నాయకుల పెత్తనాన్ని అంగీకరించకండి.
- ఎవరు ఆరాధనను నడిపించినా, అనుభవజ్ఞులు మరియు హుందాగా ఉండే పెద్దలు సమావేశాలను పర్యవేక్షించేలా చూడండి.
- యవ్వనస్తులకు మరియు పిల్లలకు కొన్ని సమావేశాలలో లేదా కొన్ని సందర్భాలలో నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలి.
- స్త్రీలకు మరియు యౌవ్వనస్థులకు సిద్ధపడడానికి సమయం ఎక్కువగానే ఉన్నప్పటికీ సమావేశాలలో వారే అన్నిఅయి, అంతా తమ స్వాధీనంలోకి తీసుకొనే అవకాశం ఇవ్వకండి. దానివల్ల సరియైన రీతిలో ఆరాధనను మరియు సమావేశాలను నడిపించగల పురుషులు మరుగున పడిపోతారు.

**3. విశ్వాసులందరూ చురుకుగా పాల్గొనేలా చూడండి.**

- అన్ని వయస్సుల పిల్లలూ కార్యక్రమాలలో పాల్గొనాలి. పిల్లలు ఆరాధన సమయంలో పెద్దల కొరకు ఆ వారపు అంశంపై ఒక నాటికను ప్రదర్శించడానికి వీలుగా ఆ అంశానికి సంబంధించిన బైబిల్ కథలు, పౌలు-తిమోతి పిల్లల అధ్యయనాలలో ఇవ్వబడ్డాయి. పిల్లల పాఠాలలో కవితలు, ఉంటాయి. అవి సాధారణంగా పిల్లలు సులభంగా కంఠస్థం చేసేలా కీర్తనల గ్రంథం నుండి తీసుకోబడ్డాయి. వాటితో పాటు వారు పెద్దలనడగడానికి కొన్ని ప్రశ్నలు కూడా చేర్చబడ్డాయి. సమయమంతా లేదా ఎక్కువ సమయం పిల్లలు వేరే గదిలో ఉండకుండా చూడండి. వారు స్తుతి ఆరాధనలోనూ, బోధనలోనూ పాలుపంచుకోవచ్చు.
- ఆరాధనను నడిపించే ముఖ్య నాయకుడు లేదా ఇతర నాయకులు సమయమంతా వారే తీసుకోకుండా చూడండి. అందరూ ఒకరినొకరు తెలుసుకోవడానికి, మరియు ఒకరినొకరు ప్రేమించుకోవడానికి వీలుకల్పించండి.
- పెద్దలే బోధనాపరిచర్యను ఇతర కార్యక్రమాలను కొనసాగిస్తుంటే పిల్లలు విసుగుచెంది పోకిరి పనులు చేసే అవకాశం ఉంటుంది. అలా కాకుండా చూడండి. ఆరాధనలో పాల్గొనేవారు క్రొత్త నిబంధనలోని ఒకరికొకరు నియమాలను పాటించేలా చూడండి.
- తాము క్రీస్తు కొరకు ఏం చేస్తున్నారో విశ్వాసులు సహవాసంలోని సభ్యులందరితో పంచుకోవడానికి అవకాశం ఇవ్వండి.
- విశ్వాసులందరూ, ఇద్దరు ముగ్గురు లేదా నలుగురుగా చేరి ఒకరితో ఒకరు మాట్లాడుకొని ఒకరి విషయాలనొకరు తెలుసుకొని కలసి ప్రార్థించేలా చూడండి. అలా చేయడం వల్ల తమ విషయాలను ఇతరులకు చెప్పే అవకాశం అందరికీ దొరుకుతుంది. ఒక్కొక్కరి విషయాలను అందరూ వింటారు. అందరికి ప్రశ్నలడగడానికి, వివిధ కార్యక్రమాలకు ప్రణాళికలను రూపొందించడానికి, ఇతరులకు సలహాలనివ్వడానికి మరియు ప్రార్థించడానికి అవకాశం లభిస్తుంది. విశ్వాసులు సమస్యలలో ఉన్న వారితోనూ, తమను గురించి తాము తక్కువగా తలచుకొనేవారితోనూ ఎక్కువసమయం గడిపేలా చూడండి. అనారోగ్యంగా ఉన్నవారికొరకు, నశించిపోయిన వారికొరకు మరియు ఒకరికొరకు ఒకరు ప్రార్థించడానికి వారిని ప్రోత్సహించండి.
- ఎప్పుడూ ఒకే మోస్తరుగా జరుగుతూ, ఎక్కువ సమయం తీసుకొనే కార్యక్రమాలను సాధ్యమైతే మినహాయించి, విశ్వాసులు స్వేచ్ఛగా ఒకరి సహవాసాన్ని ఒకరు అనుభవించడానికి ఒకరినొకరు పూర్తిగా తెలుసుకోవడానికి కావలసినంత సమయం ఇవ్వండి ఎలాంటి తొందర, హడావిడి లేకుండా ఒకరితోఒకరు మాట్లాడుకోవడానికి కలిసి ప్రార్థించడానికి అవకాశమివ్వండి.
- ఇవ్వన్నీ చేయాలంటే మీ సహవాసాన్ని చిన్నదిగానే ఉంచండి. సభ్యుల సంఖ్య పెరిగే అవకాశముంటే క్రొత్త సహవాసాలను ప్రారంభించండి.
- కూర్చునే సమయంలో అందరూ గుండ్రంగా కూర్చుండి చిన్న పిల్లలు తరగతిగదిలో నిశ్శబ్దంగా కూర్చున్నట్టు విశ్వాసులు నిరాసక్తంగా కూర్చోకుండా చురుకుగా అన్ని అంశాలలో పాల్గొనేలా చూడండి.
- చర్చలలో ఒక్కరిద్దరే ఆధిపత్యం చలాయించకుండా చూడండి. చర్చ జరిగే సమయంలో ఎక్కువగా మాట్లాడేవారిని

ఎప్పుడూ ఇతరులపై ఫిర్యాదు చేసేవారిని కాపరి సరిదిద్దాలి. మాటకారులనుండి దృష్టిమరల్చి ఇంతవరకు మాట్లాడనివారు ఇంకెవరున్నారు? అని అడుగుతూ ఇతరులను మాట్లాడమని చెప్పాలి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా మాట్లాడడానికి వారి అభిప్రాయాలను తెల్పడానికి సహాయపడండి.

- కొంతమంది సహవాసంలో అందరి దృష్టిని ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంటారు. అటువంటి వారికి ఆ అవకాశం ఇవ్వకండి. కొంతమంది ప్రతి మీటింగులోనూ తమ సమస్యలు ఏకరువు పెడుతుంటారు. ప్రతికూల పరిస్థితులకు తాము బలైపోతున్నామన్న భావనలో వారు సంతోషిస్తారు. కొంతమంది ఎంత అహంకారులుంటారంటే ఏ అంశం గురించైనా వారు తుది పలుకు పలకాలని వారి మాటే చెల్లాలని అనుకుంటారు.

దేవుని వాక్యాన్ని నాటకీయంగా చదవడానికి లేదా నాటికగా ప్రదర్శించడానికి విశ్వాసులకు బోధించండి. చాలా బైబిల్‌కథలలో విశ్వాసుల మధ్య సంభాషణలు ఉంటాయి. సంభాషణలులేని కథలుంటే, కథకుడే ఆభాగాలను చదవాలి ఉదాహరణ:- ఒక కథకుడు ఆదికాండం 3లోని భాగాలు చదువుతాడు. ఒకే వ్యక్తి ఆదాము ఏంచేసాడో, ఏమన్నాడో చదువుతాడు. ఒక స్త్రీ హవ్వను గూర్చి చదువుతుంది. మరొకవ్యక్తి సాతాను భాగాన్ని తీసుకొనును. ఇంకెవరైనా దేవుడు మాట్లాడిన మాటలను చదవాలి.

**4. విశ్వాసులు శరీరంలోని అవయవాలవలె ఒకరినొకరు ప్రేమతో సేవించుకొనే విధంగా పరిశుద్ధాత్ముడు వారికున్న వివిధ ఆత్మీయవరాల ఉపయోగాన్ని క్రమబద్ధీకరించేలా చూడండి.**

- ఒక శరీరంలోని అవయవాలు ప్రేమతో కూడిన ఐక్యమత్యంతో ఒకదానికొకటి సహకరించినట్టుగా విశ్వాసులు తమకు పరిశుద్ధాత్ముడు ఇచ్చిన ఆత్మీయ వరాలను ఒకరికొకరు ప్రేమతో పరిచర్య చేసుకోవడానికి ఉపయోగించాలని 1 కొరింథి 12 మరియు 13 అధ్యాయాలు ఉపదేశిస్తున్నాయి. విభిన్నమైన ఆత్మవరాలు కలిగిన వారు ఒకరితో ఒకరు కలుసుకోకుండా చేసే ఒకే అంశంపై ప్రత్యేక కార్యక్రమాలు మరియు వేరువేరు శాఖల ఏర్పాటు సాధ్యమైనంత వరకు తగ్గించండి. కొన్ని సంప్రదాయాలు సంఘాలలో జరుగుతున్నట్టుగా ఒకే ఆత్మవరం ఉన్న వ్యక్తులు ఒక గుంపుగా చేరి తమకు సంబంధించిన చర్యను కొనసాగిస్తూ ఇతర ఆత్మవరాలతో వివిధ పరిచర్యలు చేస్తున్న ఇతర విశ్వాసులతో సంబంధం లేకుండా ఉండే పద్ధతిని నివారించండి.
- ఆరాధన సమయంలో వారమంతా చేయవలసిన పనుల వివరాలను ప్రకటించండి. ఎవరెవరు ఎప్పుడు ఏమిచేయాలో వివరించండి. మీ కార్యక్రమాలలో కొన్ని ఆ వారంలో ధ్యానించే అంశానికి సంబంధించినవై ఉండాలి. మిగిలిన కార్యక్రమాలు అనుకోకుండా ఉత్పన్నమైన అవసరాలకు తగినట్టుగా ఉండి సభ్యులకు సేవ చేసేవిగా ఉండాలి.
- తమ పొరుగువారికి లేదా స్నేహితులకు ఉన్న సమస్యలను విశ్వాసులు తోటి విశ్వాసులతో పంచుకొని వారికేవిధంగా సహాయం చేయాలనుకుంటున్నారో చెప్పాలి.
- విశ్వాసులు తాము చేయాలనుకుంటున్న కార్యక్రమాలను ప్రతిపాదించి వాటి సాధ్యాసాధ్యాలను చర్చించాలి. వాటిని కార్యరూపంలో పెట్టడానికి ఎవరు ఏమి చేయాలో కచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలి. వాటిలో కొన్ని ఈ విధంగా ఉండవచ్చు :

ఒకరికొరకొకరు, అనారోగ్యంగా ఉన్నవారికొరకు, ఆత్మీయంగా నశించిన స్థితిలో ఉన్నవారికొరకు మరియు దయ్యంపట్టిన వారికొరకు ప్రార్థించడం, సహవాసం, ఇతర సంఘాలతో సహవాసాలతో సహకరించడం, అవసరతలో ఉన్న వారికి పరిచర్యచేయడం, కుటుంబ ధ్యాన సమయాలు మొదలైనవి.

- సహవాసంలో విశ్వాసుల మధ్య మరియు సహవాసానికి సహవాసానికి మధ్య ప్రేమగల సంబంధాలను నిర్మించుకొని క్రొత్త నిబంధనలోని ఒకరికొకరు నియమాలకు లోబడాలి.

**క్రొత్త నిబంధనలోని ఒకరి-కొకరు నియమాలు**

**ప్రేమ :**

- ఒకరినొకరు ప్రేమించండి : యోహాను 13:34-35; 5:12,17 రోమా. 12:10; 1 థెస్స. 4:9, 1 యోహాను 3:11,14,23; 4:7,11,12; 2 యోహాను 1:5; 1 పేతురు 1:22.

- ధర్మశాస్త్రాన్ని నెరవేర్చదానికి ఒకరినొకరు ప్రేమించాలి. రోమా. 13:8.
- ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమను వృద్ధి చేసుకోవాలి. 2 థెస్స. 1:3
- ఒకరియెడల ఒకరు ప్రేమలో అభివృద్ధి చెంది వర్ధిల్లాలి. 1 థెస్స. 3:12
- అనేక పాపములను కప్పేవిధంగా ఒకరినొకరు గాఢంగా ప్రేమించాలి 1 పేతురు 4:8

**సహవాసము మరియు సమాధానము :**

- ఒకరితో ఒకరు సహవాసం కలిగి ఉండాలి. 1 యోహాను 1:7
- ఒకరినొకరు క్షమించాలి: ఎఫెసి. 3:13;4:32; కొలస్సి. 3:13
- పవిత్రమైన ముద్దుతో ఒకరినొకరు అభినందించుకోవాలి (కొన్ని సంస్కృతులలో కౌగలించుకొంటారు) : రోమా. 16:16 1 కొరింథి. 16:20; 2 కొరింథి. 13:12; 1 పేతురు 5:14
- రొట్టెవిరిచి ప్రభు సంస్కారాన్ని ఆచరించడానికి ఒకరికొరకొకరు వేచి చూడాలి : 1 కొరింథి. 11:33
- ఒకరి శ్రమలనొకరు భరించాలి : 1 కొరింథి. 12:26

**పరిచారము :**

- తమకున్న కృపావరములతో ఒకరికొకరు పరిచారం చేయాలి. 1 పేతురు 4:10
- ఒకరికొకరు ప్రేమతో పరిచారం చేయాలి : గలతీ. 5:13
- ఒకరిపట్ల ఒకరు దయకలిగి ఉండాలి : 1 థెస్స. 5:15
- ఒకరినొకరు పరామర్శించాలి : 1 కొరింథి. 12:25
- ఒకరి భారాలను ఒకరు భరించాలి : గలతి. 6:2
- వినయ మనస్సుకు గుర్తుగా ఒకరి పాదాలనొకరు కడగాలి. యోహాను 13:14
- ఒకరితో ఒకరు కలసి పనిచేయాలి 1 కొరింథి. 3:9; 2 కొరింథి. 6:1

**బోధించుట :**

- ఒకరికొకరు బోధించాలి : కొలస్సి. 3:16
- ఒకరికొకరు ఉపదేశించాలి : రోమా. 5:14

**ప్రోత్సహించుట :**

- ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి : కొలస్సి. 3:16; హెబ్రీ. 10:25
- ఒకరికొకరు బుద్ధిచెప్పుకోవాలి లేదా హెచ్చరించుకోవాలి : హెబ్రీ. 3:13
- ఒకరితో ఒకరు సత్యం మాట్లాడాలి : ఎఫెసి. 4:25
- ఒకరికొరకొకరం ప్రాణం పెట్టడానికి సిద్ధంగా ఉండాలి : 1 యోమాను 3:16
- ప్రేమ చూపడానికి మరియు మంచి పనులు చేయడానికి ఒకరినొకరు పురికొల్పుకోవాలి. హెబ్రీ. 10:24

**ప్రార్థించుట, ఒప్పుకొనుట, బలపర్చుట :**

- ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి : యాకోబు 5:16
- మన పాపాలను ఒకరితో ఒకరం ఒప్పుకోవాలి. యాకోబు 5:16
- ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 థెస్స. 4:18; 5:1,11
- కీర్తనలతోనూ, ఉపదేశముతోనూ, భాషలు మాట్లాడడంతోనూ దానికి అర్థంచెప్పడంతోనూ ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 కొరింథి. 14:26

- కలిసి దేవున్ని మహిమపర్చాలి. రోమా. 15:6

**వినయమనస్సుతో ఐక్యతను పెంపొందించాలి :**

- ఒకరినొకరు గౌరవించుకోవాలి. రోమా. 12:10
- ఒకరితోఒకరు ఏకమనస్కులై యుండాలి. 2 కొరింథి. 13:11; రోమా. 12:16; 15:5
- ఒకరినొకరు విమర్శించుకోవద్దు. రోమా. 14:13
- ఒకరినిగూర్చి ఒకరు చెడుగా మాట్లాడవద్దు. యాకోబు 14:11; 5:9
- ఒకరికొకరు లోబడాలి. ఎఫెసి. 5:21
- ఒకరిపట్ల ఒకరు "దీనమనస్సు" లేదా "నమ్రత" అనే వస్త్రాన్ని ధరించుకోవాలి. 1 పేతురు 5:5

**పరస్పర స్నేహముతో జీవించుట :**

- ఒకరి పట్ల ఒకరు సహనం కలిగిఉండాలి. ఎఫెసి. 4:2
- ఒకరితో ఒకరు శాంతి సమాధానాలతో జీవించాలి. మత్తయి 9:50
- ఒకరికొకరు ఆతిథ్యమివ్వాలి: రోమా 15:7; 1 పేతురు 4:9

**5. ప్రతిఒక్కరు క్రీస్తు సన్నిధిని అనుభవించేలా పరిశుద్ధాత్ముడు చేయగలిగే విధానంలో ప్రభురాత్రి భోజనం ఆచరించండి :**

- ప్రభురాత్రి భోజనం పరిచయం చేయడానికి ఎన్నో ఉత్తేజకరమైన వాక్యభాగాలు క్రొత్త కాపరులకై రూపొందించబడిన పౌలు-తిమోతి అధ్యాయనాలలో ఉన్నాయి. ప్రభువు బల్లను సమీపించకముందు విశ్వాసులు ప్రార్థనలో దేవుని ముందు తమ పాపాలు ఒప్పుకునే అవకాశం ఇవ్వండి. వ్యక్తిగత పాపాలను నిశ్శబ్దంగా ఒప్పుకోవచ్చు మనం పాపాలు ఎందుకు ఒప్పుకోవాలని ఎవరైనా అడిగితే, వారికి 1 కొరింథి 11:27-31 మరియు 1 యోహాను 1:7-10 చూపించండి. పాపపు ఒప్పుకోలుకు ఉదాహరణగా, దావీదు తన పాపాన్ని ఒప్పుకొంటూ చేసిన ప్రార్థనను కీర్తన 51:1-10 నుండి చదివి వినిపించండి.
- కొన్ని సహవాసాలలో అందరికీ ఒకే గిన్నెను ఇస్తారు. విశ్వాసులు ద్రాక్షా రసంలో బ్రెడ్‌ను ముంచుకొంటారు. మరికొందరు అందరికీ వేరువేరుగా చిన్న కప్‌లను ఇస్తారు. కొన్ని సంఘాలలో "వైన్" ఇస్తే మరికొందరు ద్రాక్షాపండ్ల నుండి తీసిన రసాన్ని ఇస్తారు. వీటిలో ఏ పద్ధతి పాటించినా ఫర్వాలేదు.
- ప్రభు రాత్రి భోజనం తీసుకొనే సమయం కూడా మరొక బోధనా సమయం కాకుండా చూసుకొండి. లేనట్టయితే దానిలోని అద్భుతమైన మర్మాన్ని అనుభవించలేరు.
- విశ్వాసులు తమ పాపాలను ఒప్పుకోకుండా హడావుడిగా ప్రభురాత్రి భోజనంలో పాలుపుచ్చుకోవడాన్ని నివారించండి.
- ప్రభురాత్రి భోజనం కేవలం రొట్టెను తిని ద్రాక్షారసం త్రాగే కార్యక్రమంలా కాకుండా చూడండి. దానివల్ల క్రీస్తు శరీరంలో ఆరాధన పూర్వకంగా పాలుపుచ్చుకొనే అవకాశం కోల్పోతారు. (1 కొరింథి. 10:16) ఈ రకమైన పొరపాటును పౌలు 1 కొరింథి. 11:20-34లో సరిదిద్దాడు.

**6. వివిధ రూపాలలో స్తుతించండి :**

- ఒకవేళ కౄరులైన అధికారులనుండి రక్షణ అవసరమైతే విశ్వాసులు చిన్న స్వరంతో పాడాలి మరియు ప్రార్థించాలి. లేదా నెమ్మదిగా ఆరాధించగల స్తుతి రూపాన్ని ఎన్నుకోవాలి. అంటే ఇటీవల కాలంలో దేవుడు వారి జీవితాలలో చేసిన అద్భుతాలను పంచుకోవడం, దేవుని వాక్యం చదవడం, ఒక నాయకుడు చెప్పిన విషయలాలను తిరిగి చెప్పడం, కవితలు చదవడం, నాటికను ప్రదర్శించడం, నిశ్శబ్దంగా ధ్యానించడంవంటివి చేయవచ్చు.
- స్తుతి చెల్లించడానికి కేవలం సంగీతం మీదనే ఆధారపడకండి. ఆరాధనకు నాయకత్వం వహించేటప్పుడు ప్రతిఒక్కరూ మనఃపూర్వకమైన స్తుతి ఆరాధనలో పాల్గొనకుండా అద్భుతమైన సంగీతంతో నడిపించే ప్రయత్నం చేయకండి.

అన్ని వయస్సుల వారికి మరియు స్థానిక ఆచారాలకు తగిన విధానంలో మంధురంగా పాడండి. క్రొత్త పాటలు వ్రాయమని విశ్వాసులను ప్రోత్సహించండి. ఇతర సంస్కృతి సాంప్రదాయాలకు చెందిన పాటలు పాడడం తగ్గించండి.

**7. స్తుతి ఆరాధన సమయంలో విశ్వాసులు దేవుని యొక్క గంభీరమైన, మహిమాన్వితమైన సన్నిధిని అనుభవించాలి. గాంభీరంగా స్తుతించాలి.**

అందరు కలిసి ఆరాధించే సమయానికి ఒక ప్రారంభం మరియు ఒక అంతం నిర్దేశించండి. ఆరాధనను ప్రారంభించడానికి క్రింద కొన్ని అంశాలు సూచించబడ్డాయి:

కీర్తనల గ్రంథం నుండి లేదా మరేదైనా గ్రంథం నుండి ఆరాధన పూర్వకమైన వాక్యభాగాలను చదవడం ద్వారా ఆరాధనలు ప్రారంభించాలి. అవి:

| | | | | | |
|---|---|---|---|---|---|
| కీర్తన | 8:1 | కీర్తన | 89:1 | కీర్తన | 123:1 |
| కీర్తన | 9:1-2 | కీర్తన | 95:1-3 | కీర్తన | 136:1-4 |
| కీర్తన | 18:1-2 | కీర్తన | 97:1 | కీర్తన | 147:1 |
| కీర్తన | 29:1-2 | కీర్తన | 98:1-2 | కీర్తన | 145:1-2 |
| కీర్తన | 34:1-3 | కీర్తన | 100 | కీర్తన | 148:1-2 |
| కీర్తన | 42:1 | కీర్తన | 104:1 | కీర్తన | 149:1-4 |
| కీర్తన | 47:1-2 | కీర్తన | 105:1-3 | కీర్తన | 150 |
| కీర్తన | 66:1-4 | కీర్తన | 113:1-6 | హబక్కూకు | 2:20 |
| కీర్తన | 67:1-3 | కీర్తన | 103:1 | ప్రకటన | 7:9-12 |
| కీర్తన | 81:1 | కీర్తన | 111:1-3 | ప్రకటన | 2:7 |
| కీర్తన | 84:1-2 | కీర్తన | 117 | ప్రకటన | 22:6-7 |

- మీ హృదయాలను ఆరాధన కొరకు సిద్ధపర్చమని, క్రీస్తు సన్నిధిని బయలుపర్చమని పరిశుద్ధాత్ముని ప్రార్థించండి.
- ప్రతి ఒక్కరు మనఃపూర్వకంగా ఆరాధనలో పాల్గొన్నామని గ్రహించారో లేదో తెలుసుకోండి.
- అతి పరిశుద్ధుడైన వానిసన్నిధిని గ్రహించలేనంత అతి సాధారణమైన వాతావరణాన్ని లేదా వాడుక ప్రకారం కార్యక్రమాన్ని నడిపించడాన్ని నివారించండి.

ఆరాధనను అర్థవంతం చేయగల మరికొన్ని అంశాలు క్రింద ఇవ్వబడ్డాయి.

- మీ ప్రాంతంలోని ఇతర సంఘాల కొరకు ప్రార్థించండి వారు ఆచారాలకు చాలా ప్రాధాన్యతనిచ్చేవారైనా లేక మీ ఆచారాలకు భిన్నమైన ఆచారాలు పాటించేవారైనా ఫర్వాలేదు.
- కోపంలో తమ సంఘాలను వదిలి బయటకు వచ్చి, వారిని తీవ్రంగా విమర్శించేవారిని మృదువుగా సరిదిద్దాలి.
- విమర్శనాత్మకంగా బోధించేకాపరులను మరియు ఇతర సంఘాలు తమవలె కాక భిన్నమైన పద్ధతులు అవలంభిస్తున్నందున వాటి కాపరులను విమర్శిస్తూ మాట్లాడే కాపరులను నివారించండి.
- ఇతర సంఘాల నమ్మకాలను వారి సిద్ధాంతాలను మరియు వారు చేపట్టే కార్యక్రమాలను కోపంతో తూలనాడే విశ్వాసులను నివారించండి.

**8. విశ్వాసులు దేవునికివ్వగల అవకాశాన్ని కల్పించండి:**

- క్రీస్తు రాజ్యాన్ని విస్తరింపజేయడానికి మరియు ఇతరుల అవసరాలను తీర్చడానికి తమ కానుకలు ఎలా సహాయపడతాయో, విశ్వాసులు గ్రహించేలా చూడండి. చిన్న చిన్న సహవాసాలలో కొంత మంది ఇతరులకు

తెలియకుండా ఇవ్వాలని అనుకొంటారు.

- నాయకులు డబ్బుల కొరకు ఇతరులను యాచించకుండా చూడండి. అందువల్ల ఇవ్వలేనివారు చాలా ఇబ్బంది పడతారు మరియు బాధపడతారు. అటువంటివారు తాము సేకరించిన డబ్బును ఏవిధంగా ఖర్చుపెట్టారో లెక్క చెప్పరు కూడ.
- ఇతర విశ్వాసులకు ఎన్నో అవసరాలుండి, వాటిని తీర్చడానికి విశ్వాసులు ధారాళంగా ఇవ్వాలని యేసుకోరుతున్నప్పుడు, వస్తు, వాహనాలను కొంటూ స్వార్థపూరితంగా డబ్బు ఖర్చుచేసే నాయకులను నివారించండి.
- సహవాసం చేత ఎన్నుకోబడిన ఒక కోశాధికారిని నియమించి జమాఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు వ్రాస్తూ అందరికి తెలియజేసే పద్ధతిని పాటించండి.

**9. మీ సంఘాన్ని లేదా సహవాసాన్ని బలపర్చగల అంశాలపై సమావేశాలు నిర్వహించండి:**

- ప్రార్థన సమావేశాలలోనూ, ప్రణాళికలు తయారుచేసుకొనే సమయంలోనూ ప్రజలను బలపర్చే అంశాలపై విశ్వాసులు దృష్టినుంచేలా చూడాలి. క్రొత్త కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆ పని చేయవచ్చు. ఉదా: క్రొత్త విశ్వాసులను సంఘంలో చేర్చుకోవడం, బాప్తీస్మమివ్వడం, ఏ కార్యాలనైతే చేయాలని క్రొత్త నిబంధన కోరుచున్నదో వాటిని ప్రారంభించడం, క్రొత్త నాయకులను తయారుచేయడం, విశ్వాసులను, స్నేహితులను దర్శించి వారికి ఆశీర్వాదకరంగా ఉండడం, శ్రమలననుభవిస్తున్న వారిని బలపర్చడానికి వారిని దర్శించడం మొదలైనవి.
- సమయమంతా వ్యతిరేక భావనలతో, అనారోగ్యం మరియు సిద్ధాంత పరమైన బేధాలను గూర్చి ఆలోచిస్తూ గడపకుండా చూసుకొండి. క్రీస్తు శరీరాన్ని బలపర్చగల నిర్మాణాత్మకమైన విషయాలను గూర్చి ఎప్పుడూ ఆలోచించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net